


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

17 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


## కొత్త ఇళ్లకు పన్నులు వేయండి

### కమిషనర్ నందన్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్మిన్ కార్యదర్శులను, రెవెన్యూ సిబ్బందిని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ.. సర్వీస్ రిక్వెస్టు, ఆటో మ్యుటేషన్లు ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని, సచివాలయ పరిధిలోని కొత్తగా నిర్మించిన ఇండ్లు, అదనపు అంతస్తులు, ఖాళీ స్థలాలకు పన్నులు విధించాలని ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ ఇన్‌పెక్షన్ జరిగినప్పుడు టాక్స్ పరిధిలో లేని భవనాలను గుర్తిస్తే సంబంధిత అధికారులపై

-మిగతా 2లో









### గురుకుల పాఠశాలను నిశితంగా పరిశీలించిన

## మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి

వివరాలు 2లో









### మంత్రి నారాయణ చొరవతో

### 18 మంది యువకులు

# సురక్షితం



రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చూపిన చొరవ 18 మంది యువకులను ప్రాణాలతో సురక్షితంగా కాపాడిన అధికారులు. మంత్రి తీసుకున్న ప్రత్యేక శ్రద్ధతో సురక్షితంగా ఆపదలో ఉన్నవారిని అధికారులు బయటకి తీసేందుకు తెల్లవారుజాము వరకు కృషి చేసి ఫలితం రాబట్టారు. అసలేం జరిగిందంటే..

నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

నెల్లూరులోని భగత్‌సింగ్ కాలనీకి చెందిన 18 మంది యువకులు సమీపంలోని పెన్నా నదిలోకి సోమవారం సాయంత్రం వెళ్లారు. వారు వెళ్లిన సందర్భం ఏదైనాప్పటికీ ఊహించని పరిణామానికి గురయ్యారు. సోమశిల జలాశయం నుంచి నీటిని విడుదల చేయడంతో పెన్నానది ఉధృతి పెరిగింది. ఈ క్రమంలో రెండు వైపులా నీరు రావడంతో యువకులు పెన్నానదిలో మధ్యలో చిక్కుకున్నారు. దిక్కుతోచని స్థితిలో సహాయం చేయమని బంధువులకు ఫోన్లు చేసి

-మిగతా 2లో

- నెల్లూరు పెన్నానదిలో చిక్కుకున్న భగత్‌సింగ్ కాలనీ యువకులను సురక్షితంగా కాపాడిన అధికారులు
- మంగళవారం తెల్లవారుజాము వరకు సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రత్యేక సూచనలు చేసిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- తమ బిడ్డలను కాపాడేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు



### పెన్నానదిలో

## అర్ధరాత్రి హైటెన్షన్

నెల్లూరు నగరం సమీపంలో అర్ధరాత్రి పెన్నానదిలో చిక్కుకున్న 18 మందికి పైగా తాగుబోతులు, జూదరులు

వివరాలు 2లో

# గురుకుల పాఠశాలను నిశితంగా పరిశీలించిన మంత్రి 'ఆనం'

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు శివార్లలో బైపాస్‌రోడ్డు వద్ద ఉన్న ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిశితంగా పరిశీలించి అందరితో మాట్లాడారు. ఇటీవల ఈ స్కూలుకు చెందిన విద్యార్థినిలు పలువురికి జ్వరాలు సోకడం, వెంటనే స్పందించిన మంత్రి ఆనం జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించడం, వారంతా తరలివచ్చి పలు చర్యలు తీసుకోవడం తెలిసిందే. అందరు విద్యార్థినిలు కోలుకున్నారు. కాగా మంగళవారం మంత్రి రామ నారాయణరెడ్డి ఈ గురుకుల పాఠశాలకు విచ్చేసి అక్కడున్న పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థినిలతో, వైద్యాధికారులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణ, గదులు, హాస్టల్, తయారు చేసిన భోజనం, వినియోగిస్తున్న సరుకులు, పారిశుధ్య పరిస్థితి, నిర్వహణ తీరు తదితర అన్ని అంశాలను ఆయన నిశితంగా పరిశీలించడంతోపాటు వారందరితో మాట్లాడి సమాచారాలు తెలుసుకున్నారు. ఇలాంటి అనారోగ్యకర సంఘటనలు పునరావృతం కాకుండేలా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అక్కడవారు తెలిపిన సమస్యలు ప్రహరీ గోడ నిర్మాణం, డంపింగ్‌యార్డు



తరలింపు, వేడి నీటి సరఫరా తదితరాలను పరిష్కరిస్తామని మంత్రి రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో భూమిరెడ్డి పావని, డీఈఓ బాబూరావు, గురుకుల పాఠశాలల అధికారి, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, డిప్యుటి డీఈఓ జానకిప్రసాద్, తహసిల్దారు పి.పద్మజాకుమారి, ఐసిడిఎస్ సిడిపివో సునీలత, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పలు శాఖల అధికారులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, వైస్ చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరు రమేష్‌నాయుడు, జిల్లా తెలుగు యువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, దగ్గుమాటి శివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, రాజశేఖర్, అనంతసాగరం మండల టిడిపి అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి, మర్రిపాడు మండల టిడిపి నాయకుడు శాఖమూరు నారాయణనాయుడు, తెలుగుదేశం నాయకులు పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, తలచీరు బాబునాయుడు, చంద్రా వెంకట సుబ్బానాయుడు, ఖాదర్‌బాషా, తోట సుబ్బారావు, చిట్టమూరు వెంకురెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, సుమతి, జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నం, డిఎస్‌పి వేణుగోపాల్, సిఐలు సింగంగాధర్, వేమారెడ్డి, అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అస్మా, హెల్త్‌సూపర్‌వైజర్ సిద్ధం సుధాకర్, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది, పలువురు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి నారాయణ చొరవతో 18 మంది యువకులు సురక్షితం

*(మొదటి పేజీ తరువాయి)*

ఆర్తనాదాలు పెట్టారు. అయితే ఈ విషయాన్ని యువకుల తల్లిదండ్రులు స్థానిక డివిజన్లో టిడిపి ఇన్చార్జి లకు తెలియజేశారు. వెంటనే వారు పెన్నా నదిలో 18 మంది యువకులు చిక్కుకున్నారన్న విషయాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణకు తెలియజేశారు. వెనువెంటనే అప్రమత్తమైన మంత్రి ఆ యువకులను రక్షించేలా సహాయ చర్యలు చేపట్టాలని టిడిపి శ్రేణులను ఆదేశించారు. అలాగే అన్ని శాఖల అధికారులను మంత్రి నారాయణ అప్రమత్తం చేశారు. సోమవారం రాత్రి నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు నిరంతరం టైం టు టైం అప్డేట్ కనుక్కుంటూ మంత్రి నారాయణ అధికారులకు పలు సూచనలు చేస్తూ వచ్చారు. ఈ క్రమంలో నెల్లూరు ఆర్డీవో, పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది స్పందించి రెస్క్యూ టీమ్ ద్వారా మంగళవారం తెల్లవారుజాము సమయానికి 18 మందిని సురక్షితంగా కాపాడగలిగారు. ఈ విషయాన్ని టిడిపి శ్రేణులు, ఆయా శాఖల అధికారులు మంత్రి నారాయణకు తెలియజేశారు. అనుకోని పరిస్థితుల్లో పెన్నానదిలో చిక్కుకున్న యువకులను చాకచక్యంగా కాపాడిన ఆయా శాఖల అధికారులను, ప్రమాదం అని తెలిస్తే వెంటనే స్పందించిన టిడిపి శ్రేణులను మంత్రి నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తమ బిడ్డలు సురక్షితంగా బయటకు వచ్చేందుకు నిరంతరం అధికారులను అప్రమత్తం చేస్తూ తమకు భరోసా ఇచ్చిన మంత్రి నారాయణకు యువకుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏదైతేనేం తన నియోజకవర్గ ప్రజల మన్నలలో పొందిన నారాయణ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ప్రశంసలు పొందుతున్నారు.

## పెన్నానదిలో అర్ధరాత్రి హైటెన్షన్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని హరనాదపురం, భగత్‌సింగ్ కాలని, సంతపేట, కోవూరు ప్రాంతాలకు చెందినవారు సమీపంలోని పెన్నానదిలో సుమారు 18 మందికి పైగా మందుబాబులు, జూదరులు రాత్రి సమయంలో మందు కొట్టేందుకు, పేకాట ఆడేందుకు పెన్నానదిలోని ఇసుక దిబ్బలపైకి చేరుకున్నారు. బాగా అర్ధరాత్రి వరకు మందుకొడుతూ.. పేకాట ఆడుతూ ఉన్నారు. ఈలోపు వారిని నీళ్లు చుట్టుముట్టడంతో ఒక్కసారిగా ప్రాణ భయంతో బయటకు పరిగెత్తాలని చూసినప్పటికీ అప్పటికే పెన్నానదిలో వరద పెరగడంతో దిక్కుతోచక బంధువులకు పోలీసులకు ఫోన్‌లు చేయడంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది అప్రమత్తమై హుటాహుటిన పెన్నా బ్రిడ్జి వద్దకు చేరుకొని రెస్క్యూ చేపట్టి తాళ్ళు, నిచ్చెనలు సహాయంతో అందరిని నీటి నుండి బయటకు తీయడంతో పెను ప్రమాదం తప్పింది. ఎగువన సోమశిల జలాశయం నుండి నీటిని వదలడంతో పెన్నా గేట్లు తెరిచి నీరు దిగువకు వదలడంతో ఒక్కసారిగా పెన్నానదిలో వరద ప్రవాహం మొదలైంది.

అప్పటి వరకు ఇసుక తిన్నెల మీద ఆనందంగా మందుకొడుతూ.. పేకాట ఆడిన వారు ఊహించని వరద రావడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీసుల, ఫైర్ సిబ్బంది చొరవ వల్ల ప్రాణాలతో బయటపడ్డారు.

## కొత్త ఇళ్లకు పన్నులు వేయండి



*(మొదటి పేజీ తరువాయి)*

తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. రెవెన్యూ సిబ్బందికి నిర్దేశించిన వారాంతపు లక్ష్యాలను అధిగమించాలని, సచివాలయంలోని కార్యదర్శుల సమన్వయంతో రెవెన్యూ లక్ష్యాలను సాధించాలని కమిషనర్ సూచించారు. అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది అందరూ ఖచ్చితంగా ఉదయం పూట బకాయిల వసూళ్లకై సమయపాలన పాటించాలని రెవెన్యూ సిబ్బందిని ఉద్దేశించి కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసు బాబు, రెవెన్యూ అధికారులు సమ్మద్, శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా హెల్త్ క్యాంపు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 'ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్' అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహాయ సహకారాలతో నెల్లూరులో గల మేడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారి సౌజన్యంతో, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నెల్లూరు వారి సహకారంతో మంగళవారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించటం జరిగిందనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో మెడికవర్ సూపర్ స్పెషాలిటీ, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నుండి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జేవీవీఎన్ ధీరజ్, డాక్టర్ వై.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ సాహిత్య రెడ్డి, డాక్టర్ లోకేశ్వరిలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ వ్యాదులు నిర్మూలన పై అవగాహన కల్పించారు. ప్రముఖ వైద్యులు న్యూరో సర్జన్ డాక్టర్ ధీరజ్ అవగాహన కల్పిస్తూ నాడీ వ్యవస్థకు సంబంధించిన శస్త్రచికిత్స, మెదడు, వెన్నుపాము, వెన్నెముక కాలమ్, శరీరంలోని అన్ని భాగాలలోని పరిధీయ నరాలకు గాయం లేదా వ్యాధుల లోపాలతో బాధపడుతున్న రోగుల నిర్ధారణ, చికిత్సకు సంబంధించిన వైద్యము ప్రత్యేకత అని ఆయన అన్నారు. కన్సల్టెంట్ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ వై.సుదర్శన్‌రెడ్డి అవగాహన కల్పిస్తూ నరాలు బలహీనత రక్త ప్రసరణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు నరాలు, రక్త నరాలు, వెరికోస్ వీన్స్ సమస్యలపై అవగాహన కల్పించారు. డాక్టర్ సాహిత్యరెడ్డి సిపిఆర్ పై అవగాహన కల్పిస్తూ చెస్ట్ కంప్రెషన్ అనేది గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) సమయంలో ఉపయోగించే అత్యవసర ప్రక్రియలో భాగమని ఇందులో ఛాతీని బలంగా, వేగంగా నొక్కి రక్త ప్రసరణను కొనసాగించడానికి సహాయపడుతుందని. ఛాతీ మధ్యలో చేతితో గట్టిగా, వేగంగా నొక్కడం ద్వారా గుండెను ప్రేరేపిస్తారు. దీనిని నిమిషానికి 100 నుండి 120 సార్లు చేయాలని ఆమె అన్నారు. ప్రముఖ ఆంకాలజిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ లోకేశ్వరి క్యాన్సర్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ క్యాన్సర్‌ను నివారించడానికి ధూమపానం మానేయడం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం, మద్యపానాన్ని పరిమితం చేయడం అంతే కాకుండా సమతుల్య ఆహారం తీసుకోవడం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షించుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలని ఆమె అన్నారు మరియు టీకాలు వేయించుకోవడం వలన క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని ఆమె అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పీవీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి, ఆరోగ్య సంరక్షణకు కొరకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయబడతాయని ఈ శిబిరాలులో ఈసీజీ, రక్తపోటు మరియు చక్కెర పరీక్షలు, బీపీ వంటి సాధారణ పరీక్షలు వంటి అనేక సేవలను అందుబాటులో ఉన్నాయని, ఆరోగ్య సమస్యలను ప్రారంభంలో గుర్తించడానికి, ప్రజలకు అవగాహన కల్పించడానికి, సమాజంలో మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఈ ఆరోగ్య శిబిరాలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ క్యాంప్‌లో ఏఓ ఆర్వి రమణారెడ్డి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ డాక్టర్ కె.లక్ష్మి, నేషనల్ సర్వీస్ స్కీమ్ సమన్వయకర్త ఏ.కిరణ్ కుమార్, మెడికవర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సంధ్యారాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అట్రాసిటీస్ కేసుల నిందితులను వెంటనే అరెస్టు చేయాలి : కెవిపిఎస్




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ నేలపాటి రఘురామయ్య అధ్యక్షతన నెల్లూరులోని కెవిపిఎస్ ఆఫీసు నందు జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ.. ఈ మధ్యన జిల్లాలో దళితులపై మనుబోలు మండలం వీరంపల్లి, చేజర్ల మండలం మడపల్లి, బోగోలు మండలం తెల్లగుంట, ఆత్మకూరు మండలం బసవరాజు పాలెం, గుడ్లూరు మండలం దప్పాళంపాడు, సైదాపురం మండలం మొలకల పుండ్లలలో వరుసగా దాడులు జరిగాయని, జరుగుతున్నాయని పోలీసులు అట్రాసిటీస్ కేసులు కడుతున్నప్పటికీ నిందితులను వెంటనే అరెస్టు చేయకపోవడంతో దాడులు పునరావృతం అవుతున్నాయని అన్నారు. అట్రాసిటీ కేసుల నిందితులను వెంటనే అరెస్టు చేయాలని తెలిపారు. దీనికోసం ఈనెల 25వ తేదీ విజయవాడలో అట్రాసిటీస్ బాధితులతో జరుగుతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం కుల వృక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల జనరల్ బాడీలు జరిపి మండల కమిటీలను ఎన్నుకోవాలని తీర్మానం చేయడం జరిగినది. ఈ సమా వేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, ఆత్మ కూరు నాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోనె దయాకర్, మోడే గుంట రామచంద్రయ్య, కే జాన్, బీసీ భాస్కర్ అట్రాసిటీ జిల్లా కమిటీ మెంబర్ కేశం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అక్టోబర్ 2 వరకు మెడికల్ క్యాంపులు



**సంగం, మేజర్‌న్యూస్ :** రేపటి నుండి దేశ వ్యాప్తంగా ప్రారంభమయ్యే స్వస్థి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంపై పిహెచ్‌సిలో వైద్య సిబ్బందితో డాక్టర్ శ్రీనివాసులురెడ్డి సమావేశం నిర్వహించారు. నేటి నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతీ గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. స్వస్థి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు, చిన్న పిల్లలకు, వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తా మనీ చెప్పారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## ఆరోగ్య వంతమైన మహిళ.. శక్తివంతమైన కుటుంబం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ '(ఆరోగ్యవంతమైన మహిళ–శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమం నిర్వహించబడుతుందని రాష్ట్ర క్షయ నివారణ అధికారి (జాయింట్ డైరెక్టర్ టిబి), స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ టి.రమేష్ తెలిపారు. మంగళవారం నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి అల్లిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జగదేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో మొత్తం 61 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 28 పట్టణ ఆరోగ్య కేంద్రాలు 497 ఆరోగ్య ఉప కేంద్రాలు రెండు ఏరియా హాస్పిటల్‌లో 10 సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ సర్వజని ఆసుపత్రి మొత్తం 591 ప్రదేశాల్లో ప్రత్యేక వైద్య శిబిరాల నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినిగం చేసుకోవాలని అవసరమైన ఆరోగ్య సేవలు పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ ఎస్ కె ఖాదరవల్లి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్, బ్రహ్మేశ్వర నాయుడు, శ్రావణ్ కుమార్,టిబి నివారణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని ఎంఈవో–1 టీ.వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండలంలోని శకునాలపల్లి, పుల్లాయపల్లి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం సంబంధిత రిజిస్టర్లు పరిశీలించి మధ్యాహ్న భోజనా కొన్ని రుచి చూసి ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సుబ్బారెడ్డి, నరసింహులు, ఉపాధ్యాయిని ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలం వావింటపర్తి గ్రామ శివార్లలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై మంగళవారం కండలేరు డ్యాం పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు జూదరులను అరెస్టు చేసి వారి నుంచి రూ.3,160లు రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు కండలేరు డ్యాం ఎస్ఐ డి.రామకృష్ణ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా ఉంటుందని ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు.

MUNICIPAL CORPORATION : NELLORE

TENDER NOTICE

ROC. No. 315/NMC/DB/GEN/2025 Dt: 16.09.2025

Nellore Municipal Corporation hereby invites tenders for Laying of CC Road & BT Roads, Construction of CC Drains & Culverts in NMC Under General Funds.

| | |
|---|---|
| No. of Works - 2 Packages (General Funds) | : Amount of Rs.359.00 Lakhs |
| No of Works 4 (General Funds) | : Amount of Rs. 78.25 Lakhs |
| Bid Submission Closing Date & Time | : 26.09.2025 at 3.00PM |
| Bid Submission Closing Date & Time | : 29.09.2025 at 3.00PM |

Further details can be seen at e-procurement market place in www.apeprocurement.gov.in officer inviting bids Commissioner, Municipal Corporation of Nellore, A.P. Contract No. 9849908261, 9177055089 & 9848335204.

**Sd/- Y.O. Nandan,**
Commissioner
Municipal Corporation, Nellore

# అక్రమ లేఔట్లదారులకు నోటీసులు జారీ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులో అక్రమంగా లేఅవుట్లు వేసిన లేఅవుట్ దారులకు నోటీసులు జారీ చేశారు. నుడా జేపిఓ సుష్మాంజలి మంగళవారం వింజమూరు మండల పరిధిలో అనధికారికంగా లేఅవుట్లు వేసిన పరిశీలించి సుమారు 22 అనధికార లేఅవుట్లుగా గుర్తించి నోటీసులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు అనధికార లేవట్లను పరిశీలించి నోటీసులను జారీచేసి రెగ్యులరైజేషన్ స్కీం కింద లేఔట్లను క్రమబద్ధీకరించుకోవాలని ఆమె కోరారు. లేఔట్‌లో యజమానులు అక్టోబర్ 30వ తేదీలోపు అపరాధ రుసుము చెల్లించి లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. అందులో భాగంగా వింజమూరు మండలంలో 24 లేఔట్‌లు వేసి ఉన్నారని 2 లేఅవుట్లకు మాత్రమే అప్రూవల్ ఉన్నాయని మిగిలిన లేఔట్‌లు మొత్తము అనధికారికంగా ఉన్నాయన్నారు. లేఅవుట్ల దారులు ప్రజాప్రయోజనాల కోసం వదలాల్సిన 10శాతం భూమిని సైతం వదలకుండా ఉండడం గుర్తించామన్నారు అనధికార లేఔట్‌ల నుంచి 7శాతం అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వానికి రావలసిన చట్టబద్ధమైన ఆదాయమును చెల్లించాలన్నారు. అలాగే అనధికార లేఔట్లలో మౌలిక వసతులు కల్పించాలని కల్పించకుండా ఉన్న లేఔట్లలో ప్లాట్లు కొన్న ప్రజలు నష్టపోయే అవకాశం ఉందన్నారు ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లువేసిన దానిలో కొనుగోలు చేసిన వారు రెగ్యులరైజేషన్ చేయించుకునేందుకు అనుమతులు పొందాలన్నారు.



లేకుంటే భవిష్యత్తులో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. లేఅవుట్ల రెగ్యులరైజేషన్ స్కీం కింద 14శాతం ఉన్న అపరాధ రుసుమును ఏడు శాతంకు తగ్గించడం జరిగిందన్నారు. అలాగే నూట అనుమతులు ఉన్న లేఅవుట్లలోనే ప్లాట్లు కొనుగోలు చేయాలని తెలిపారు. కొన్నిచోట లే అవుట్‌లలో ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్తు సౌకర్యం కల్పించడం గుర్తించామని ఈ విషయంపై కూడా ఉన్నతాధికారులకు తెలియపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఈవో పిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శి కే రామారావు నుడా ప్లానింగ్ పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ చౌదరి నోడా ప్లానింగ్ సర్వేయర్ గిరీష్, సిబ్బంది తదితరులున్నారు.

# అవినీతిలో కూరుకుపోయిన జగన్ : మంత్రి ఆనం



- ఐదేళ్ళు విధ్వంసపాలన
- ప్రజాదరణకోల్పోయిన నేత
- ప్రతిపక్షహోదా దక్కని నాయకుడు
- జగన్‌పై నిప్పులు చెరిగిన మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి నేత జీవితం అవినీతిమయమని, మరింతగా అవినీతిలో కూరుకుపోయారని, ఐదేళ్ళు విధ్వంసపాలన సాగించారని, అవినీతితో దోచుకున్నారని, ప్రజలు ఆయనకు ప్రతిపక్షహోదాకూడా ఇవ్వకుండా తిరస్కరించినా 11సీట్లకే పరిమితం చేసినా మార్పు రాలేదని, ఆయన విమర్శలు, మాటలు చూస్తుంటే ఆయనకు మెదడు జారినట్లుందని దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి వైసిపినేతపై నిప్పులు చెరిగారు. మంగళవారం ఆయన ఆత్మకూరు గురుకుల పాఠశాలను పరిశీలించేందుకు విచ్చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జగన్మోహన్‌రెడ్డి, ఆపార్టీ నాయకులు చేస్తున్న విమర్శలపై తీవ్రంగా స్పందించి విమర్శలతో ధ్వజమెత్తారు. ప్రతిపక్షహోదా ఇస్తే అసెంబ్లీకి వస్తాననడం హాస్యాస్పదంగా ఉందని, ప్రతిపక్షహోదా ఎవరిస్తారని ప్రశ్నిస్తూ అందుకుతగిన సాంకేతికత ఉందా అన్నారు. వైసిపికి 11మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, వారు అసెంబ్లీకి రాకుండా ఏంచేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ11 నియోజకవర్గాల ప్రజాసమస్యలు ప్రభుత్వం దృష్టికి తేవాలన్న ఆలోచన లేదా అంటూ ఆయా నియోజకవర్గాల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ అక్కడి ప్రజలకు పెద్దదిక్కుగా ఉన్నారన్నారు. ఇక నువ్వు ఉంటే ఎంత, లేకుంటే ఎంత అని ఎద్దేవా చేశారు. సూపర్‌సిక్స్ పథకాలన్నింటిని అమలు చేస్తున్నామని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను గణనీయంగా పెంచి ఇళ్ళవద్దనే పంపిణీ చేస్తున్నామని, మహిళలకు వంటగ్యాస్‌కనెక్షన్లు ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం కల్పించామని, రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు అందించామని, విద్యార్థుల తల్లులకు తల్లికివందనం నిధులు అందించామని ఆనం వివరించారు. రైతుల పొలాలను కాజేయాలని వైసిపి రూపొందించిన ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్‌ను తాము రద్దుచేసి రైతులకు భరోసాగా నిలిచామని మంత్రి పేర్కొన్నారు. జగన్ నువ్వు నిజంగా ప్రజాస్వామ్యవాదివైతే భారరాజ్యాంగానికి కట్టుబడినవాడివైతే అసెంబ్లీకి వచ్చి అడగదలచుకున్నది అడుగు, చెప్పదలచుకున్నది చెప్పు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్, తమ మంత్రుల బృందం నీవు అడిగేదానికి సమాధానాలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు. మీరు గెలిచిన 11 నియోజకవర్గాల్లో మీకు ఓట్లేసిన ప్రజలకు కూడా న్యాయం చేయలేని స్థితికి వెళ్ళిపోయావు అంటూ విమర్శలు సంధించారు. జగన్‌కు విచక్షణ, విజ్ఞ లేదని, ప్రజాస్వామ్యంమీద నమ్మకం లేదని, అలాంటి నాయకుడు రాజకీయాలకు అనర్హుడని ఆనం విమర్శించారు. జగన్ తప్పుకొని ఆపార్టీలో మరొకరి ఛాన్స్ ఇచ్చి 11స్థానాల్లో ఎమ్మెల్యేలచేత రాజీనామాలు చేయించి ఎన్నికలకు వెళదాం, మళ్ళీ గెలిపించి వాళ్ళను అసెంబ్లీకి పంపించు అని మంత్రి సవాల్ విసిరారు. జగన్‌కు బుర్ర, జ్ఞానం, విజ్ఞానం లేదని, ఆయన వ్యవహారం అమ్మపెట్టదు, అడుక్కోనివ్వదు అన్న చందంగా ఉందని ప్రజలంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆత్మకూరులో గత వైసిపి ఐదేళ్ళ పాలనలో ఒరగబెట్టింది ఏమిటని ఆయన ప్రశ్నించారు. మతిస్థిమితంలేని నాయకుల చేతిలో రాష్ట్ర ప్రతిపక్షం ఉండడం దురదృష్టకమని రామనారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, తెలుగుదేశం సీనియర్ నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరు రమేష్‌నాయుడు, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, దగ్గుమాటి శివ కోటారెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, రాజశేఖర్, అనంతసాగరం టిడిపి అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి, మర్రిపాడు టిడిపి నాయకుడు శాఖమూరు నారాయణనాయుడు, తెలుగుదేశం నాయకులు పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, యర్రం రెడ్డి నాగమోహన్‌రెడ్డి, తలచీరు బాబునాయుడు, చంద్రా వెంకటసుబ్బానాయుడు, ఖాదర్‌బాషా, తోట సుబ్బారావు, చిట్టమూరు వెంకురెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, వేళ్ళ సుమతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు అకాడమీ ఆత్మీయ సమావేశంలో మలేపాటి

**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగు, సాంస్కృతిక అకాడమీ చైర్మన్ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం జరిగిన ఆత్మీయ సమావేశానికి వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ మాలేపాటి సుబ్బరాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని సేవతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కొద్ది నిమిషాలు వారు రాష్ట్ర రాజకీయాల గురించి, పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.



## అర్హులైన పేదలకు పథకాల అందించండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన – అర్బన్ 2.0 (అంగీకార్ ప్రోగ్రాం 2025) నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించే కార్యక్రమ వివరాలకు సంబంధించిన కరపత్రాలను కమిషనర్ వై.ఓ నందన్ కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం ఆవిష్కరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం, వెరిఫికేషన్ చేయడం, పేద కుటుంబాల వారికి పథకంను చేరవేయడం, గృహ రుణాలను అందించడం, బిఎస్సి లబ్ధిదారులు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని ఉపయోగించుకునే విధంగా ప్రచార కార్యక్రమాలను బుధవారం నుంచి నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, హౌసింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్షించిన కమిషనర్




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ ఈనెల 17వ తేదీ బుధవారం నుంచి అక్టోబర్ 2 వరకు జరుగు 'స్వచ్ఛతహీ సేవ'కు సంబంధించి చేపట్టనున్న కార్యక్రమాల అమలుపై వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సమీక్షించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం జరిగిన ఈసమీక్ష సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. రేపు ఉదయం 8 గంటలకు వీఆర్‌సీ కూడలి, గాంధీబొమ్మ నుంచి వీఆర్‌సీ కూడలి వరకు ర్యాలీ జరుగుతుందని ప్రకటించారు. రేపటి నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నగర వ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమాల గురించి హాజరైన అధికారులకు తెలియజేశారు. బుధవారం నిర్వహించనున్న ర్యాలీలో అన్ని విభాగాల అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుజాత, నగరపాలక సంస్థ అధికారులు, మెప్మా, జిల్లా విద్యాశాఖ, పోలీసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక మైపాడు గేటు ప్రాంతంలో జరుగుతున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాజెక్టు పనులను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. దుకాణాల ఫినిషింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాంగణంలో పచ్చదనం, పార్కింగ్ తదితర మౌలిక వసతులు ఇతర సదుపాయాలను కల్పించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈ రహంతు జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ సదస్సు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మెరైన్ బయాలజీ విభాగం, యోగివేమన యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగం, (ఏఐఈఓఎన్‌కేఐ పబ్లిషర్స్ హైదరాబాద్) సంయుక్తంగా 'పర్యావరణ కాలుష్యం, పోషణ, ప్రజారోగ్యంపై అంతర్జాతీయ సదస్సు (ఐసిఈఎన్‌పిహెచ్-2025)ను ఘనంగా నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కే. సునీత విశిష్ట అతిథిగా పాల్గొనగా, ప్రొ. శంకర్ జి.అగర్వాల్ (నేషనల్ ఫీజికల్ లేబరేటరీ, న్యూ ఢిల్లీ), డాక్టర్ చల్ల సురేష్ (సైంటిస్ట్- జిఎన్ఐఎన్ హైదరాబాద్), ప్రొ. పి. చంద్రమౌళి (ఛైర్మన్, ఏఐఈఓఎన్‌కెఐ పబ్లిషర్స్ హైదరాబాద్) గౌరవ అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పర్యావరణ కాలుష్యం మానవ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. దీన్ని ఎదుర్కోవడానికి శాస్త్రీయ పరిశోధనలు, అంతర్జాతీయ సహకారం అవసరం అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత మాట్లాడుతూ.. పోషకాహార లోపం, కాలుష్యం కలిసి ప్రజారోగ్య సమస్యలను పెంచుతున్నాయి. వాటిని నివారించడానికి ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు కలిసి ముందుకు రావాలి అని సూచించారు. సదస్సులో జాతీయ, అంతర్జాతీయస్థాయి శాస్త్రవేత్తలు పత్రాలు సమర్పించి, పర్యావరణ శాస్త్రం, మెరైన్ బయాలజీ, పోషణ శాస్త్రం, ప్రజారోగ్యం రంగాల తాజా పరిశోధనలపై చర్చించారు. ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొనడం ద్వారా ప్రపంచస్థాయి పరిశోధనలపై అవగాహన పెంపొందించుకోవచ్చని తెలిపారు. ప్రతినిధులు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం, పోషకాహారాన్ని పెంపొందించడం, ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడం అనే అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. సదస్సు విజయవంతం కావడానికి విభాగాధిపతి డాక్టర్ ఎం.హనుమా రెడ్డి, డాక్టర్ సిహెచ్. వెంకట్రాయిలు, ప్రొ. ఎల్.వీరాంజనేయరెడ్డి, ప్రొ. కె.మల్లికార్జున కీలక పాత్ర పోషించారు. అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తరుణవాయిలో ఉచిత దంత వైద్య శిబిరం




**సంగం, మేజర్‌న్యూస్ :** సంగం మండలం తరుణవాయి గ్రామంలో నారాయణ డెంటల్ కాలేజ్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని టీడీపీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఉచితంగా దంత పరీక్షలు, చికిత్సలు, పళ్ల శుభ్రత, స్కేలింగ్ వంటి వైద్య సేవలు అందించారు. వైద్యులు ప్రజలకు పళ్ల సంరక్షణలో జాగ్రత్తలు, రోజువారీగా అనుసరించాల్సిన శుభ్రతా విధానాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, పెద్దవారిలో ఎక్కువగా కనిపించే దంత సమస్యలను గుర్తించి తగిన చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయడం అత్యంత ముఖ్యమని, నారాయణ డెంటల్ కాలేజ్ తరచూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. వైద్య సేవలు అందించిన వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 17నుంచి జరిగే పక్షోత్సవాలపై బీజేపీ తతతతసమావేశం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 17 తేదీ నుంచి అక్టోబర్ రెండు వరకు జరిగే సేవ పక్షోత్సవాల కార్యక్రమాల గురించి బీవినగర్ మండల అధ్యక్షులు గుంజి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీవినగర్ మండలం కళ్యాణ్ నగర్ పార్టీ ఆఫీసులో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల ఇన్‌చార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నీ పెంచలయ్య జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు యరబోలు రాజేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నక్క సత్యనారాయణ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి హరిచంద్రరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఏటూరి ఏడుకొండలు నాగరాజు పల్లి నగేష్ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి దర్శి శిరీషా మండల కార్యదర్శి కొండూరు ప్రసాదు మండల ఉపాధ్యక్షుడు దొమ్మ రాజు శేఖర్ రాజు పోకూరు బాబు బిజెపిసీనియర్ నాయకురాలు బత్తిన శివ లచ్చమ్మ మండల కార్యవర్గ సభ్యులు కంటే శ్రీకాంత్ బాబు ఇగుటూరి ఆదిశేషయ్య దర్శి సునీల్ కార్మికశాఖ జిల్లా కోకన్వీనరు గడ్డమడుగు రమేష్ ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గుంజి సుబ్రహ్మణ్యం గడ్డమడుగు రవీంద్ర ములవాయిల వెంకటరమణ ములవాయిల నాగరాజ్ తంజావూరు వెంకటేశ్వర్‌రెడ్డి మండల లీగల్సేల్ అధ్యక్షులు వావిలాల వెంకట కృష్ణమూర్తి మండల కార్యదర్శి అంబటి ప్రభాకర్ మండల నాయకులు దాదాన విజయభాస్కర్ రెడ్డి తొట్టింపూడి వెంకటేశ్వర్లు నాయుడు, మహిళా మోర్చా మండల అధ్యక్షులు తంజావూరు పద్మావతి వివిధ మండల బాధ్యతలు ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలేరమ్మ తల్లికి పొంగళ్ళు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కోవూరు పల్లి గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో విశ్వనాథరావుపేట పంచాయతీ సర్పంచ్ గండూరి మంజుల శ్రీనివాసులు వారి కుటుంబసభ్యులు మంగళవారం అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు వృద్ధి చెందాలని పోలేరమ్మ తల్లి చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నేమాల సుకుమార్‌రెడ్డి వారి సతీమణి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యకుమార్ జన్మదిన వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు ఉదయగిరి బిజెపి నాయకులు ముడమాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం కేకులు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు మెట్ట ప్రాంత ఆసుపత్రి సహకారం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్యశాల నందు ప్రత్యేకంగా మహిళలకు ప్రత్యేక వార్డులను కలిపి ఐదు కోట్ల 70లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల నందు ప్రత్యేకంగా సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా అందరికీ పండ్లు, బ్రెడ్లు గర్భవతులకు, బాలింతలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆవుల రోశయ్య, షాజహాన్, చల్ల సుబ్బరత్నం, భూపాలం కార్తీక్, వెంకటాద్రి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సోమవారం నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణము నందు జిల్లా ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాలలో నెట్ బాల్, ఫెన్సింగ్ క్రీడలలో జిల్లా జట్లు ఎంపికలు జరిగినవి. ఆ ఎంపికలలో వింజమూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులునెట్ బాల్ క్రీడ నందు షేక్ మౌలా పర్వేజ్, ఎన్ అక్షిత్సిహెచ్ శ్రీనివాసులు, ఎం.లోకేష్, షేక్ తాహిర్, కె.బద్రినారాయణ, డి.జస్వంత్ కుమార్, షేక్ తాజుద్దీన్, టి.సతీష్ కుమార్, డి.ఉషా రాణి, వీ.ఐశ్వర్య, ఏ.చరిత, కృతిక, మొదలగు వారు ఎంపికయ్యారు. అదేవిధంగా ఫెన్సింగ్ క్రీడ నందు షేక్ ఆసిఫా, ఏ.చరిత, ఏ.తరుణశ్రీ, డి.ఉషారాణి, వి.ఐశ్వర్య అనువారు ఎంపికైనట్లు పీడీలు ఎన్.ప్రభాకర్ రెడ్డి, ఆర్.అంజయ్య, ఎంసుమలత, ఎన్.మాచర్ల తెలిపారు. రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాల కొండయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది మొదలగువారు అభినందించారు.

# యూరియా వాడకంపై డీసీపల్లిలో అవగాహన



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని డీసీపల్లి గ్రామంలో యూరియా వాడకం పై మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కవిత నిర్వహించడం జరిగింది. యూరియా అధికంగా వాడడం వలన పొలంలో భూసారం తగ్గి చౌడు భూములుగా మారే అవకాశం ఉంది. రైతులు ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి సారించి పచ్చి రొట్ట విత్తనాలు లేదా నవధాన్యాలు వేసి భూమిలో కలయిదున్నట్లయితే యూరియా వాడకాన్ని మనము తగ్గించి భూసారాన్ని పెంచుకోవచ్చు అని తెలిపారు. ప్రతి పంటకు శాస్త్రవేత్తలు సిఫారసు మేరకే ఎరువులు వేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో రైతులతో చర్చించి మరియు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సహాయకులు ప్రవీణ్ సాయి, రైతులు పాల్గొన్నారు.

# కార్పోరేట్‌ను తలపిస్తున్న వెన్నవాడ పాఠశాల

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వెన్నవాడలోని మండపరిషత్ ప్రాథమిక పాఠశాల అన్ని విధాలుగా కార్పోరేట్ విద్యాసంస్థగా కన్పిస్తోంది. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్రకుమార్ చిత్తశుద్ధి, పట్టుదల, అంకితభావం, శ్రద్ధలతో స్కూల్లో విద్యార్థులు బహుచక్కని విజ్ఞానవంతులుగా తయారయ్యారు. తాజాగా దాతల సహకారంతో ఈపాఠశాల విద్యార్థులకు గుర్తింపుకార్డులు రూపొందించి మంగళవారం పంపిణీ చేశారు. ఒకానొక సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొనగా అక్కడ విద్యార్థులు పాఠ్యాంశాలు, జనరల్‌నాలెడ్జి, ఆటలు, క్రీడలు, సాంస్కృతిక అంశాలను వెల్లడించగా అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు. ప్రాథమిక దశలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంతటి విద్యార్థుల ప్రతిభాపాఠవాలు తామెక్కడా చూడలేదని వ్యాఖ్యానించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కొల్లు చలపతి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం ప్రయోజనకరమని, శాస్త్రీయప్రయాణానికి ప్రతీకగా ఉంటుందని, అన్నివివరాలు ఉన్నందున ఎక్కడికి వెళ్ళినా గుర్తింపు లభిస్తుందని ఎంయివో పేర్కొన్నారు. తెలుగుభారతిసేవాసమితి గౌరవసలహాదారు సోమవరపు యానాదిరెడ్డి



మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, గురువులు చెప్పినట్లుగా నడుచుకోవాలని, మంచి విద్యాబుద్ధులు పొందాలని, మంచి భవిష్యత్తు పొందాలని సూచించారు. హెడ్మాస్టర్ రవీంద్రకుమార్ చొరవతీసుకొని విద్యార్థులకు గుర్తింపుకార్డులు తయారుచేయించి ఇవ్వడాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ లావణ్య, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఎస్ఎంసి మెంబర్ కిరణ్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ఎంపికలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక మద్రుపాడులో డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులకు దేశంలోని మంచి పేరు ప్రతిష్టలు కలిగిన టాటా ఢిల్లీ కమ్యూనికేషన్ సంస్థ బెంగళూరు వారు మంగళవారం ఇంజనీరింగ్ కళాశాలలో భాగానికి చెందిన విద్యార్థులకు మూడు రౌండ్ల ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఈ ఎంపికలు 25 మంది విద్యార్థులు పాల్గొనగా ఫైనల్ రౌండ్‌లో 8 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధి డిబిఎస్ యాజమాన్యానికి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాడు మాట్లాడుతూ, బహుళ జాతీయ కంపెనీ టాటా టెల్లికమ్యూనికేషన్ ఈ కళాశాల విద్యార్థులను ఉద్యోగులుగా ఎంపిక చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు హర్షం వ్యక్తం చేశారు. వారి సంవత్సర వేతనము 2.8 లక్షలు గా ఉంటుందని తెలిపారు. వారి భవిష్యత్తు ఉజ్వల భవిష్యత్తుగా ఉండాలని వారు కోరారు అనంతరం నియామక పత్రాలను అందజేశారు. ఇదే విధంగా బహుళ జాతి కంపెనీలను కళాశాలకు ఆహ్వానించి నూరు శాతం ఉద్యోగ లక్ష్యంగా ప్రతి విద్యార్థికి ఉద్యోగం అందించే వెళ్లే విధంగా సమస్త కృషి చేస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ, కళాశాల నూరు శాతం ఉద్యోగాలు సాధించాలని లక్ష్యంతో విద్యార్థులు ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను ఉపయోగించుకొని ఉద్యోగం సాధించే దిశగా ప్రయత్నాలు చేయాలని కళాశాల ఆశయాన్ని తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చేందుకు విద్యార్థులు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ, హెచ్ఓడి. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చెముడుగుంటలో రూ.1.08 కోట్ల అభివృద్ధి పనులకు నాంది : సోమిరెడ్డి

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం చెముడుగుంట పంచాయతీలో రూ.1.08కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామంలో రూ.38 లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, ఎస్టీ కాలనీలో ఎంపీ బీద మస్తాన్ రావు నిధులతో రూ.30 లక్షల అభివృద్ధి పనులు, పంచాయతీ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సోమిరెడ్డి, 'కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనుల జాతర మొదలైంది. చిన్న చిన్న పంచాయతీల్లోనూ కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. వైసీపీ పాలనలో ధనార్జనకే ప్రాధాన్యం ఇచ్చి నిర్మించిన డ్రైన్లు ప్రజలకు ఉపయోగం లేకుండా పోయాయి. ఫలితంగా మురుగు నీరు రివర్స్‌లో పారుతూ ఎక్కడికక్కడ స్తంభించింది. దాంతో దోమలు ప్రబలి ప్రజలు వ్యాధుల బారిన పడ్డారు. ఇప్పుడు ఆ డ్రైన్లను పగలగొట్టి కొత్తవి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు" అని వ్యాఖ్యానించారు. అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సమస్యలపై పలు సూచనలు



చేశారని తెలిపారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియా వాడకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఒక బస్తా యూరియా వినియోగం తగ్గిస్తే రైతులకు రూ.800 ప్రోత్సాహకం ఇవ్వనున్నట్లు సీఎం ప్రకటించారని గుర్తుచేశారు.' రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించాలి. కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడేలా సహజ వ్యవసాయ పద్ధతుల్ని అవలంబించాలి' అని సోమిరెడ్డి పిలుపునిచ్చారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో మంగళవారం వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. జీ సన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తమిళనాడు సంస్థ మంజూరు చేయగా వింజమూరులోని ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభంచేయించారు దాతలుఎల్లాల వెంకటరామిరెడ్డి ఎల్లాల రఘురామిరెడ్డిలు గ్రామంలోని ప్రజల త్రాగునీటి సౌకర్యం గురించి విషయం తెలుసుకుని ఆ ప్రాంత ప్రజలకు త్రాగునీటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ను సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ దాతలలో ఒకరైన ఎల్లాల రఘురామిరెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించాలి

### ● మంత్రికి స్కూల్‌చైర్మెన్ విన్నపం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఏపి బాలికల గురుకుల పాఠశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమింపజేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆస్కూల్ కమిటీ చైర్మెన్ యు.బాలకృష్ణ కోరారు. ఈమేరకు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఒక వినతిపత్రం అందజేశారు. ఈస్కూల్ హాస్టల్‌లో విద్యార్థినిలకు మెనూ నిబంధనలమేరకు అమలుచేయడం లేదని, మార్చినెలలో స్కూల్లో గ్రిల్స్ వర్క్ జరుగగా అందుకు సంబంధించి గత ప్రిన్సిపాల్ బిల్లులు చేసుకొని వెళ్ళిందని ఆయన పేర్కొన్నారు. ఆపని మధ్యలోనే ఆగిందన్నారు. ప్రస్తుతం విద్యార్థినిలకు 70కెజిల చికిన్‌కుగాను 30కెజిలే వినియోగిస్తున్నారని, ఐదురోజులకుగాను నాలుగు రోజులే కోడిగ్రుడ్లు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశాలమీద విచారించి చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని బాలకృష్ణ మంత్రికి విన్నవించారు.

## కోలాహలంగా కైవల్య జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి కుమార్తె కైవల్య జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు కోలాహలంగా నిర్వహించారు. స్థానిక బిఎస్ఆర్ సెంటర్‌లో భారీ ఎత్తున బాణా సంచా కాల్చి కైవల్యమ్మ జన్మదిన కేక్‌కట్ చేసి ఒకరికొకరు తిన్పించుకొని అందరికీ పంచిపెట్టారు. కైవల్యమ్మకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో, అష్టయిశ్వర్యాలతో విలశిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రా రెడ్డి, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, గంధళ్ళ వేణు, దగ్గుమాటి శివకోటా రెడ్డి, మహబూబ్ బాషా, తెలుగుదేశం నాయకులు పులిమి శైలజారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తోడేటి వెంకటయ్య, చిన్న, తోట సందీప్, పెళ్లూరు సునీత, కిన్నెర నరసింహ రావు, దాసరి మధుసూదన రావు, కాపా వెంకట సుబ్బయ్య, నెల్లూరు శివారెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి వేళ్ళ సుమతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో 'గడ్డం నక్షత్ర' జన్మదిన వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కెనడా దేశంలో ఉన్న ప్రవాసాంధ్రులు గడ్డం రోహిత్ నిఖిల కుమార్తె నక్షత్ర జన్మదిన వేడుకలు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో అనాథల మధ్య ఆదరణకేంద్రం వ్యవస్థాపకులు సింహాద్రి భవానిలు కేక్ కట్ చేసి స్వీట్ భోజనాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డాక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ కెనడా దేశంలో ఉంటూ అనాథల మధ్య తన పాప నక్షత్ర జన్మదిన వేడుకలు జరపాలనే సేవాభావ గుణమున్న రోహిత్ నిఖిలను అభినందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర నానమ్మ వందన సుధాకర్, పిన్ని దివ్య ప్రణీత్ అమ్మమ్మ భాగ్యలక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి బ్రహ్మోత్సవాల ఫెస్టివల్ కమిటీ నియామకం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలోని శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి 2025 నవరాత్రి బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో తదుపరి 2025 నవరాత్రి బ్రహ్మోత్సవాలు సజావుగా మరియు విజయవంతంగా నిర్వహించడానికి మంగళవారం నూతనంగా పది మంది సభ్యులతో ఒక ఉత్సవ కమిటీని నియమించారు. ఏలూరు శిరీష, గజర నరేష్, దావులూరి జమున, గూడంశెట్టి దొరబాబు, మాణికల నాగమణి, బిరుదోలు చంటి, చీపన తేజ, రాపూరి రాధాకుమారి, నాటకరాని చిన్న పెంచలయ్య, కుల్లూరు వీర రాఘవేంద్రని నూతన కమిటీ సభ్యులుగా నియమించారు.

# కిటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలపై దృష్టి సారించాలని యూనిట్ ఆఫీసర్లకు జిల్లా మలేరియా అధికారి ఇ.హుసేనమ్మ సూచించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా పాజిటివ్ కేసులు వచ్చిన ప్రాంతాల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైరల్ ఫీవర్ కేసులు నమోదు నమోదవుతున్న దృష్ట్యా ముందుస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. జ్వరం కేసులు నమోదు కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే జరుగు సమయంలో మానిటరింగ్ చేసి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు తగు సూచనలు సలహాలు అందజేయాలని తెలియజేశారు. సబ్ యూనిట్ ఆఫీసర్ల పరిధిలోని సచివాలయాల గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న నీటి గుంటలు గుర్తించి వాటిలో ఫిష్ లైవ్ గంబుషియా చేపలను మూడో విడతగా రిలీజ్ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఉన్న ల్యాబ్ ను తనిఖీ చేయనప్పుడు అక్కడ ఉన్న లోపాలను గుర్తించి సరి చేయాలన్నారు ల్యాబ్ టెక్నీషియన్



రికార్డులను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేయాలని తెలియజేశారు, సీజనల్ మార్పుల వలన వైరల్ ఫీవర్స్ నమోదు అవుతున్న దృష్ట్యా హాస్టల్స్‌ను తనిఖీ చేసి జ్వరాల నమోదయినట్లయితే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి తగిన చికిత్స అందునట్లు చూసి కీటక జనిత వ్యాధులు నివారణ చర్యలను తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లాలోని సబ్ యూనిట్ ఆఫీసర్లు, డిఎంఒ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెమడగల రిజర్వాయర్ పరిశీలన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం గుండె మడగలలో ఏర్పాటు చేస్తున్న రిజర్వాయర్ను మంగళవారం సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరి కేశవుల నాయుడు వైస్ చైర్మన్ పులిగుంట్ల మదన్ మోహన్‌రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించారు సోమశిల హై లెవెల్ ఫేస్ టులో మంజూరైన రిజర్వాయర్ పనులు సుమారు 50శాతం పూర్తి అయినట్లు గమనించారు. బిల్లులు మంజూరు సకాలంలో కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో రిజర్వాయర్ ఆయకట్టుదారులకు సాగునీరు లేక మాగానీ భూములు సైతం బీడు భూములుగా మారాయి. ఈ విషయాన్ని మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకెనపల్లి ఓబులరెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు అందుకు స్పందించిన మంత్రి ఆనం సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వైస్ చైర్మన్ ను ప్రాజెక్ట్ ఎస్ఈ బివి రమణారెడ్డి ఈ ఈరాజశేఖర్ డిఈ విజయరామిరెడ్డి విచ్చేసి రిజర్వాయర్ పనులను పరిశీలించి సుమారు 50కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయితే కట్ట భాగం పూర్తి అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ మల్లికార్జున సోమశిల డైరెక్టర్ వంటేరు జయచంద్రారెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి గాలి నరసప్ప నాయుడు చీమల వెంకట రత్నాకర్ రెడ్డి బుక్కాపూరం ఉపసర్పంచ్ కాటం రమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి దాట్ల రమేష్‌రెడ్డి, వేమూరి దొరస్వామి నాయుడు, భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి రైతులు తదితరులు ఉన్నారు.

# నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ నందు 8వ రాష్ట్రీయ పోషణ మాసం 2025 (సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16) వరకు పోషణ మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధాన అంశాలు స్థూలకాయం నివారణ చక్కెర, నూనె వినియోగం తగ్గించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం. బాల్య దశ సంరక్షణ, విద్య పోషణ, విద్య పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదం చేయడం. పోషణ్ కూడా చదువు' (సీబీపీబీ) ద్వారా ఆహారం, శిక్షణతోపాటు సమగ్ర అభివృద్ధి. శిశు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు (ఐవైసీఎఫ్) తల్లిపాలు, సుస్థిర ఆహారాన్ని పిల్లలకు అందించడం. 6నెలల నుండి 2 సంవత్సరాల వరకు పిల్లల పోషణకు సంబంధించి మంచి అలవాట్లను ఏర్పరచడం. పురుషుల భాగస్వామ్యం పోషణ, సంరక్షణలో పురుషుల పాత్రను ప్రోత్సహించడం. పిల్లల పోషణలో తల్లికి సపోర్ట్ ఇవ్వడం, వారి ఆరోగ్యం దృష్టిలో భాగస్వామ్యం పెంచడం. స్థానికానికి మద్దతుగ్రామీణ ప్రాంతాల్లో పోషణపై అవగాహన పెంచడం. స్థానిక వనరులను, వ్యవసాయ విధానాలను అనుసరించి ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడం. సమన్వయ చర్యలు, డిజిటలీకరణసమగ్ర పోషణ బలమైన అడుగు, పోషణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ టూల్స్, డేటా అనాలిటిక్స్ ఉపయోగించడం. ఈ కార్యక్రమలను ప్రతి రోజు షెడ్యూల్ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని నెల్లూరు సీడీపీఓ టి.అరుణ తెలియజేశారు. అలాగే వివిధ



ప్రభుత్వ, సామాజిక కార్యక్రమాల మధ్య సమన్వయంతో పోషణ కార్యక్రమాల నిర్వహణ మెరుగుపరచడం జరుగుతుందని తెలియజేశారు.

# పెన్నా పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయం నుంచి వరద జలాలను పెన్నా నదికి విడుదల చేసి ఉన్న నేపథ్యంలో పొదలకూరు మండలంలోని పెన్నానది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ బి.శివకృష్ణయ్య సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. విరువూరు సమీపంలోని సంగం బ్యారేజీ నుంచి సుమారు 30 వేల క్యూసెక్కుల నీటిని క్రిందికి వదులుతుండటంతో పెన్నానది తీర ప్రాంతాలైన విరువూరు, మహమ్మదాపురం గ్రామాల పశువుల కాపరులు నది వైపు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే పెన్నా నది వెంబడి నున్న సూరాయపాలెం గ్రామ రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. పెన్నా నదిలో నీటి ప్రవాహం వస్తున్నందున నదిలోకి ఇసుక కోసం ఎవరూ వెళ్లే సాహసం చేయవద్దని సూచించారు. ఈ మేరకు పెన్నా తీరప్రాంత గ్రామాలైన సూరాయపాలెం, విరువూరు, మహమ్మదాపురం గ్రామాల వీఆర్వోలు, వీఆర్ఏలు జాగ్రత్తలు తీసుకొని ఆయా గ్రామాల ప్రజలను పెన్నా నది వైపు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని సూచించారు.

## ఘనంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఆర్టీసీ డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం డిపో ఆవరణలో ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో కార్మిక జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. సమస్యల సాధనకు కార్మికులు ఐక్యతే మార్గమన్నారు. ఆర్టీసీలో కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ తనవంతు పాత్ర పోషిస్తుందన్నారు. కార్మికులు తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు కాకు వెంకటయ్య, ఎస్థానీ, రవి, వెంకటేశ్వర్లు, రవిబాబు, గడ్డం నాగేశ్వరరావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంచాలి

▸ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల్లో సామర్థ్యాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సమగ్రశిక్ష జిల్లా మానిటరింగ్ అధికారి జి.సుధీర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి మోడల్ ప్రైమరీ మరియు కొలప నాయుడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల్లోని సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లోని విద్యార్థుల సామర్థ్యాలు పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఆదర్శ పాఠశాలల్లో నలుగురు ఉపాధ్యాయులున్నారని బోధనలో నైపుణ్యాలు పెంచాలని సూచించారు. తరల్, ఎఫ్ఎల్ఎన్‌లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మెటీరియల్‌ను ఉపయోగించి బోధనలో మార్పులు తీసుకు రావాలన్నారు. టీఎల్ఎం ఉపయోగించాలన్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలని ఉపాధ్యాయులు బోధనలో మెలకువలు పాటించాలన్నారు. ఆంగ్లమాధ్యమం లో బోధన ఉండాలన్నారు. పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించారు మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సిఆర్పి నంద్యాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థులకు ఓరియెంటేషన్ శిక్షణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో నాల్గువ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులకు ఆర్ఏడబ్ల్యూఈపీ, ఈఎల్‌పీల కొరకు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి అధ్యక్షతన రెండు రోజుల ఓరియెంటేషన్ కార్యక్రమం మంగళవారంతో ముగిసాయి. దీనికి ముఖ్యఅతిథులుగా కడప కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.అంకయ్య కుమార్, కడప డీఏఏటీ సెంటర్‌కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.కృష్ణప్రియ పాల్గొని విద్యార్థులకు తగు శిక్షణ ఇవ్వటం జరిగింది. అంతే కాకుండా కళాశాల విస్తరణ విభాగాధిపతి డా.టి.గోపికృష్ణ, ఆర్థిక శాఖ విభాగాధిపతి డా. జి.రఘునాథరెడ్డి, సేద్య విభాగాధిపతి డా.ఎన్.సునీత, కీటక శాస్త్ర విభాగాధిపతి డా. ఎం.కిషన్‌తేజ్ తదితరులు పాల్గొని వారి వారి అంశాలలో తగు సూచనలు సలహాలను అందించారు.

# ఆత్మకూరును సరస్వతి నిలయంగా తీర్చిదిద్దుతాం : మంత్రి ఆనం

- అనేక విద్యాసంస్థలు సాధించాం
- బాలికల విద్యకు ప్రాధాన్యం
- సాంకేతిక విద్యాలయాలు తీసుకొచ్చాం
- భవనాలు నిర్మిస్థాం : మంత్రి ఆనం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గాన్ని సరస్వతీ నిలయంగా తీర్చిదిద్దుతామని, అనేక విద్యాసంస్థలను సాధించామని, బాలికల విద్యాలయాలకు, విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సాంకేతిక విద్యాలయాలను కూడా అనేకం మంజూరు చేయించామని, భవనాలు లేనివాటికి నిధులు సాధించి అన్ని సౌకర్యాలతో, వసతులతో భవనాలు నిర్మిస్తామని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఇటీవల ఆత్మకూరు గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థినిలకు జ్వరాలు సోకడం, వెంటనే స్పందించిన మంత్రి జిల్లా యంత్రాగంతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించడం, వారంతా ఆత్మకూరుకు తరలివచ్చి చర్యలు తీసుకోవడం తెల్సిందేకాగా మంగళవారం ఆయన నేరుగా ఆత్మకూరులోని ఏపి గురుకుల బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈపాఠశాలలో ఇటీవల పలువురు విద్యార్థినిలకు జ్వరాలు సోకగా తాను సమీక్షించడంతోనే జిల్లా, డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి ఎలాంటి దుష్పరిణామాలు చోటుచేసుకొనకుండా కాపాడారని పేర్కొంటూ వారందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో,నేడు ఆత్మకూరు నియోజకవర్గానికి అనేక విద్యాలయాలను, అందునా సాంకేతిక విద్యాలయాలను సధించానని, బాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ బాలికల గురుకుల పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలు సాధించానని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిని అప్పట్లోనే మంజూరు చేయించానని, సింహపురి విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజిని కూడా మంజూరుకు హామీ పొందానని మంత్రి వెల్లడించారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నారని, ఈ స్కూల్లోనుండి కొంత ఆందోళనతో 115మంది విద్యార్థినిలు తమ ఇళ్ళకు వెళ్ళి తిరిగి వస్తున్నారని, ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో 11మంది చికిత్సపొంది డిశ్చార్జి అయ్యారని, ఐదుమందికి జ్వరం, తలనొప్పి ఉండగా వారిని ప్రత్యేక గదిలో ఉంచి చికిత్సలు అందిస్తున్నారని మంత్రి వివరించారు. ఈస్కూల్లో 434మంది అభ్యశిస్తున్నారని ఆయన తెలిపారు. తాను ప్రత్యేకంగా శ్రద్ధతీసుకొని నాడు తాను మంత్రిగా ఉన్న సమయంలో, నేడు మళ్ళీ మంత్రిగా ఆత్మకూరు నియోజకవర్గానికి అనేక విద్యాసంస్థలు, హాస్టళ్ళు మంజూరు చేయించానన్నారు. ఆత్మకూరు మండలంలో 448పాఠశాలలు, 408 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా ప్రభుత్వం అందరికి పౌష్టికాహారం, నాణ్యమైన విద్య, ఆటపాటలతో పూర్వప్రాథమిక విద్య అందిస్తుందన్నారు. మధ్యాహ్నభోజనం నాణ్యంగా అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 9సంక్షేమహాస్టళ్ళు, 9 బిసి హాస్టళుళ్ళ 2 ఎస్టీ హాస్టళ్ళు ఉన్నాయన్నారు. విద్యాభివృద్ధి సంకల్పంగా సంస్థలు ఏర్పాటు చేశామన్నారు. బిసి బాలికల గురుకుల పాఠశాలను మంజూరు చేయించి జూనియర్‌కాలేజిగా కూడా అప్‌గ్రేడ్ చేయించానని, రానున్న ఏడాదిలో 15కోట్ల రూపాయలతో అన్ని వసతులతో భవనాలు నిర్మిస్తామని మంత్రి వెల్లడించారు. విద్యాసంస్థల్లో అన్ని మౌళికవసతులు, సిబ్బంది, స్వచ్ఛమైన త్రాగునీరు, బసకు తగిన వసతులు, ఆరోగ్యపరిరక్షణ, పోషకవిలువల ఆహారం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆనం తెలిపారు. గురుకుల పాఠశాలకు ప్రహరీగోడ అడిగారని, ముందువైపు రోడ్డు విస్తరణ జరుగుతున్నందున పూర్తయ్యాక ప్రహరీ నిర్మిస్తామని, ఆవరణలో ఆటలకు ఏర్పాటు చేస్తామని, వేడినీటి సౌకర్యం కల్పిస్తామని ఆనం హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, డియివో బాబూరావు, గురుకుల పాఠశాలల అధికారి, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, డిప్యుటి డియివో జానకిప్రసాద్, తహశిల్దారు పి.పద్మజాకుమారి, ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పలు శాఖల అధికారులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరు రమేష్‌నాయుడు, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, దగ్గుమాటి శివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, రాజశేఖర్, అనంతసాగరం మండల టిడిపి అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి, మర్రిపాడు మండల టిడిపి నాయకుడు శాఖమూరు నారాయణనాయుడు, తెలుగుదేశం నాయకులు పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, తలచీరు బాబునాయుడు, చంద్రా వెంకటసుబ్బానాయుడు, ఏలూరు కిరణ్‌కుమార్‌నాయుడు, ఖాదర్‌బాషా, తోట సుబ్బారావు, చిట్టమూరు వెంకురెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, సుమతి, జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నం, డిఎస్‌పి వేణుగోపాల్, సిఐలు సింగంగాధర్, వేమారెడ్డి, అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అస్మా, హెల్త్‌సూపర్‌వైజర్ సిద్ధం సుధాకర్, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది, పలువురు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధి పట్ల అహర్నిశలు శ్రమిస్తూ, పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేస్తున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రజలకు అండగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఆయన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను నేరుగా విని, సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటూ, ప్రజా సేవలో నిరంతరం కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో చిన్న సమస్యనైనా పెద్ద సమస్యనైనా సమానంగా పరిగణించి, ఎలాంటి ఆటంకాలు లేకుండా పరిష్కారం చూపడం ఆయన ధ్యేయంగా మారింది. ఉదయగిరి నియోజకవర్గ ప్రజల అండతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమే కాకుండా, ప్రతి కుటుంబానికి చేరువై వారి సంతోషం, భద్రత కోసం ఎప్పుడూ కృషి చేస్తూ 'ప్రజల ప్రతినిధి'గా నిలుస్తున్నారని ప్రజలు అభినందిస్తున్నారు.

## ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా సచివాలయ వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులరైజేషన్ కార్యదర్శి సి.హెచ్ శివకుమార్, ఇన్‌చార్జ్ టీపీబీఓ కె.వెంకటేష్‌లను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. స్థానిక కనకమహాల్ కూడలిలో ఒక షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా చేపడుతున్న అనధికార నిర్మాణం వ్యవహారంలో వారిరువురు ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేసిన, వారి నుంచి సంతృప్తికర సమాధానం రాని కారణంతో నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు నివేదిక మేరకు కమిషనర్ నందన్ సస్పెన్షన్ చేశారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాస్థాయి రగ్బీ పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారులు రేణుక, శోభనాద్రి పొదలకూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, స్కూల్ గేమ్స్ సెక్రటరీలు దేవిక, బివి రమణయ్యలు ప్రారంభించి పర్యవేక్షించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను పీఈటీలు పి.రమేష్, ఎన్.శ్రీధర్, కే హరిప్రసాద్‌లు నిర్వహించి నైపుణ్యం కనబరచిన క్రీడాకారులతో అండర్-14, అండర్-16, అండర్-19 మూడు విభాగాలలో బాల, బాలికల టీంలను వేర్వేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

## సంగం బ్యారేజీకి భారీగా చేరిన వరద నీరు

**సంగం, మేజర్‌న్యూస్ :** పెన్నా బ్యారేజికి భారీగా సోమశిల వరద నీరు చేరింది బ్యారేజి నుండి 26 గేట్లు ద్వారా దిగువకు వెళ్తున్న 27800 క్యూసెక్కుల వరద నీరు. బ్యారేజి దిగువన ఉన్న పెన్నా పరివాహక ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.



సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

## సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంటల సాగులో రైతులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగబడులు సాధించాలని మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ పేర్కొన్నారు. మండలంలోని వెంగళరావునగర్, ఉదయగిరి-2 రైతుసేవా కేంద్రాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి అధిక మోతాదులు ఎరువులు వాడడంవల్ల కలిగే అనర్ధాలను వివరించారు. అనంతరం సాగులో ఉన్న పంటలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు.